

బాలచంద్ర గారికి!

శతకోటి నమస్కారాలు..
Super 60 లో అవకాశం రావడం నా అదృష్టం... నా జన్మ ధన్యం. ఆశ్రమం యొక్క పేరు "అభయ ఆనంద నిలయం" కు తగిన విధంగా ఇక్కడి వాతావరణం, మీ ప్రేమ, ఆప్యాయతలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

మీరు కఠినంగా వ్యవహరించినా మీ మనసు వెన్న కన్నా మిన్న అనేది నేను నేర్చుకున్నాను. ఇకముందు నేను తరచుగా మీతో ఉంటూ ఇంకా నేర్చుకుని నేను ఆచరిస్తూ పిల్లలందరినీ ఆచరింప చేస్తాను.  నాకు ఈ అవకాశం రావడం నా అదృష్టం. Super 60 Team కి ప్రధానంగా Chaitanya sir కి హృదయపూర్వక ధన్యవాదాలు. నమస్కారములతో..మీ
కూరగాయల చంద్రశేఖర్.

చాలా అరుదుగా దొరుకుతుంటారు ఇలాంటి మంచి వాళ్ళు. అభయ గురించి ఏమి తెలియకుండానే...జరుగుతున్న సూపర్ 60 లో స్వచ్ఛందంగా పాల్గొనాలని...ఒకటి లేక రెండు తరగతులు టీ8సైకో అలాని వచ్చి ఓ నాలుగు రోజులు అభయ ఆనంద నిలయం లో ఉండి పోయారు వీరు. వెళ్తున్నప్పుడు ఎంతో కుతూహలంతో అభయ ప్రచురణలు అన్ని అడిగి మరి తీసుకున్నారు. కంపాస్

పుస్తకాలు...వారి ప్రాంతం లో విద్యార్థులకు ఇస్తామని తీసుకుని వెళ్లారు. ఎంతో సంతోషం అవుతుంది ఇలాంటి వారి నిస్వార్థ సేవ. ఇలాంటి వారి వలననే అభయ కార్యక్రమాలు అప్రతిహతంగా ముందుకు సాగుతున్నాయి. - అభయ బృందం